aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTVNETWORK

తెలుగు దినపత్రిక

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

గురువారం
19-02-2026 సంపుటి : 01 సంచిక : 21 పేజీలు : 08 వెల : ₹ 5/- RNI NO : TGTEL/26/A0738

Published From HYDERABAD,VIJAYAWADA తెలంగాణ , ఆంధ్రప్రదేశ్. www.mahaaprabha.com MAHAAPRABHA.DAILY

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ

స్థానాలకు ఎన్నిక

- దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక
- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ
- మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసీ రంగం సిద్ధం



3 లో

గ్రీన్ ఎనర్జీతోనే వికసిత్ భారత్ సాధ్యం



నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...

- వేగవంతమైన అభివృద్ధి కోసం రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- ముంబయి 'క్లైమేట్ వీక్' సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ -18 ఫిబ్రవరి (మహాప్రభ)
ప్రపంచ పరిరక్షణకు గ్రీన్‌ఎనర్జీ కీలకమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్‌ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో దీన్ని ప్రోత్స హిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షలకుపైగా పంప్‌సెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్య మన్నారు. మహారాష్ట్ర ముంబయి బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఆ ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. -మిగతా 3 లో



మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే

- 11 ఏళ్ల బాలికపై అఘాయిత్యం కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- మహిళా గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలే:
- చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం నేరం కాదన్న" హైకోర్టు వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్.
- అలహాబాద్ హైకోర్టు తీర్పును తప్పుబట్టిన అత్యున్నత న్యాయస్థానం.

న్యూఢిల్లీ -18 ఫిబ్రవరి (మహాప్రభ)
మహిళ ఒంటిపైనున్న దుస్తులను లాగటం, ఆమె చెస్ట్‌పై తాకడం అత్యాచారమే అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. మహిళ దుస్తులు లాగడం, చెస్ట్‌పై తాకడం అత్యాచారం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపింది. దాంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది.కాగా, 2021 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. మార్గమధ్యలో ఆమెను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను అసభ్యంగా తాకారు. దుస్తులు లాగారు. దాంతో బాలిక అరుపులు విని చుట్టుపక్కల వాళ్లు అక్కడికి రావడంతో నిందితులు



-మిగతా 3 లో

దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

- తరచూ వారితో సమావేశం అవుతున్నారు
- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, -18 ఫిబ్రవరి (మహాప్రభ)
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో -మిగతా 3 లో





రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్

- రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం
- 2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా
- అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, -18 ఫిబ్రవరి (మహాప్రభ)
రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని,స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా -మిగతా 3 లో

ఫ్రాన్స్‌తో ఇండియా కీలక ఒప్పందాలు..

- ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందం
- 30,000 మందికి విద్యావకాశాలు.. ఉచిత వీసా
- రూ.3.25 లక్షలతో ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు
- ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు



3 లో

ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

- స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు
- స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు

హైదరాబాద్ -18 ఫిబ్రవరి (మహాప్రభ)
ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. -మిగతా 3 లో



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ -18 ఫిబ్రవరి (మహాప్రభ)
హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. -మిగతా 3 లో



యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

- పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం
- దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు

న్యూఢిల్లీ, -18 ఫిబ్రవరి (మహాప్రభ)
ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది.

YouTube

-మిగతా 3 లో

5 శాతం ముస్లిం కోటాను రద్దు చేసిన మహారాష్ట్ర సర్కారు



ముంబై: -18 ఫిబ్రవరి (మహాప్రభ)

ఉద్యోగాలు, విద్యలో ముస్లిం లకు ఉన్న అయిదు శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మంగళవారం దీనికి సంబంధించిన ప్రభుత్వ తీర్మానం జారీ చేశారు. గతంలో జారీ చేసిన అయిదు శాతం ఆర్డినెన్స్ కాలం ముగిసింది. ఆ నిర్ణయంపై కోర్టు స్టే కూడా ఇచ్చింది. గత కాంగ్రెస్-ఎన్సీపీ ప్రభుత్వం విద్య, ఉద్యోగ అకాశాల్లో జాబ్ కొట్టే రీతిలో మరాటాలకు 16 శాతం, ముస్లింలకు అయిదు శాతం రిజర్వేషన్ కోటా కల్పించింది. ఈ నేపథ్యంలో ఆర్డినెన్స్ కూడా జారీ చేశారు. వెనుకబడి తరగతుల కింద ముస్లిం గ్రూపులకు విద్యను, ఉద్యోగాలను అందించేందుకు అయిదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెబుతూ ఆర్డనెన్స్ జారీ చేశారు. 2014లో జారీ చేసిన సర్క్యూలర్లను ప్రభుత్వం రద్దు చేసింది. ముస్లింలకు ఓబీసీ కింద కుల ద్రవీకరణ పత్రాలు, నాన్ క్రీమీ లేయర్ సర్టిఫికేట్లను ఇవ్వడం మానేసింది.

రఫేల్ ఫైటర్ జెట్స్‌లో 50 శాతం మా దేశీయ పరికరాలు ఉండాలి

-ఫ్రాన్స్‌ను కోరిన ఇండియా



న్యూఢిల్లీ -18 ఫిబ్రవరి (మహాప్రభ)

సైనిక శక్తిని మరింత బలోపేతం చేసుకోవడం కోసం భారత్ మరో డీల్‌కు సిద్ధమైంది. త్రివిధ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచే దిశగా ఫ్రాన్స్ తో రఫేల్ యుద్ధ విమానాల డీల్‌ను కుదుర్చుకోనుంది. ఇందుకోసం భారత్, ఫ్రాన్స్ రక్షణమంత్రుల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారత్‌లో పరికరాల తయారీకే రాజ్‌నాథ్ సింగ్ అధిక ప్రాధాన్యం ఇచ్చారు.రఫేల్ ఫైటర్ జెట్‌లలో 50 శాతం దేశీయ తయారీ పరికరాలు ఉండేలా చూడాలని ఫ్రాన్స్‌ను కోరారు. ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలో కో డిజైన్, కో డెవలప్‌మెంట్, కో ప్రొడక్షన్ వంటి అంశాలు చేర్చినట్లు తెలుస్తోంది. రూ.3.25 లక్షల కోట్ల అంచనాతో 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బెంగళూరులో రక్షణ మంత్రుల స్థాయి వార్షిక సమావేశం జరిగింది. భారత్‌లో తయారీ గురించి రాజ్‌నాథ్ సింగ్ చర్చించారు. ఈ డీల్‌లో ఎక్కువగా మేక్ ఇన్ ఇండియా పరికరాలు ఉండాలని, భారతీయ కంపెనీలకు సాంకేతికత బదిలీ వంటి అంశాలపై మాట్లాడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తదుపరి తరం ఫైటర్ జెట్ ఇంజిన్ తయారీ విషయంలో సాంకేతిక సహకారం కోసం చర్చించినట్లు వెల్లడించాయి.

ఫోన్ కవర్ కొంటే ఐఫోన్ ఉచితం!



బీజింగ్: -18 ఫిబ్రవరి (మహాప్రభ)

చైనాలోని జేడీ.కామ్ అనే ఈ-కామర్స్ కంపెనీ వినియోగదారులకు ఒక అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. ఐఫోన్ కవర్ కొన్న వారికి ఐఫోన్ ఉచితంగా ఇస్తామని వెల్లడించింది. అబ్బా ఏం ఆఫర్.. కవరే కదా కొనేద్దామని తొందర పడకండి. వారు అమ్మేది మామూలు ఫోన్ కవర్ కాదు. 99.99 శాతం స్వచ్ఛమైన బంగారంతో తయారు చేసిన కవర్.100 గ్రాముల బరువున్న కవర్ కొనుగోలు చేసే వారికి మాత్రమే ఈ ఉచిత ఐఫోన్ ఆఫర్‌ను ఇచ్చింది ఆ కంపెనీ. అంటే సుమారు 16.5 లక్షల రూపాయల ఖరీదు. ఈ మొత్తం పెడితే భారత్‌లో ఒక లగ్జరీ ఎస్‌యూవీ కార్‌నే కొనేయొచ్చు. కాగా, 100 గ్రాముల కవర్‌ను కొనలేని వారికి 10, 30 గ్రాముల కవర్‌లు కూడా లభ్యమవుతున్నాయి.

ఇమ్రాన్ ఖాన్‌ను చంపేందుకు కుట్ర..

- ఆర్మీ చీఫ్ హస్తం..
ఇమ్రానే చెప్పారంటున్న ఆయన చెల్లెళ్లు



న్యూఢిల్లీ -18 ఫిబ్రవరి (మహాప్రభ)

పాక్ క్రికెట్ మాజీ కెప్టెన్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం అక్కడి జైలులో ఖైదీగా ఉన్నారు. ఆయన తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని వార్తలు వస్తున్న వేళ ఆయన చెల్లెళ్లు చేసిన ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. జైలులో ఇమ్రాన్ ఖాన్‌ను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు. ఇమ్రాన్ సోదరీమణులు డా.ఉజ్మా ఖాన్, అలీమా ఖాన్ తాజాగా మీడియాతో మాట్లాడారు.తనను చంపేందుకు కుట్రలు చేస్తున్నారని స్వయంగా ఇమ్రాన్ ఖాన్ తమతో చెప్పినట్లు వారు వెల్లడించారు. వీరిద్దరూ ఇటీవల జైలులో ఇమ్రాన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ వారితో మాట్లాడుతూ పాకిస్తాన్ ఆర్మీ అధ్యక్షుడు అసిమ్ మునీర్, పాక్ మంత్రి, పీసీబీ చైర్మన్ మోసిన్ నఖ్వీ కలిసి తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని చెప్పాడు. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక రచించినట్లు తనకు సమాచారముందని ఇమ్రాన్ చెప్పాడన్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు ఏదైనా జరిగితే నిందితుల్ని, వారి భవిష్యత్ తరాల్ని కూడా వదిలిపెట్టబోమని చెల్లెళ్లు హెచ్చరించారు. మోసిన్ నఖ్వీ తమను బెదిరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇమ్రాన్ ఖాన్‌కు వారి పర్సనల్ డాక్టర్ డా.అసిమ్, డా.ఫైజల్‌తో చికిత్స అందించాలని అతడి చెల్లెళ్లు కోరగా.. ప్రభుత్వం ఇందుకు నిరాకరించింది. మరో బంధువు పేరు సూచించినా ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. ప్రభుత్వం వేరే డాక్టర్లతో చికిత్స అందిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. కాగా.. ఇమ్రాన్ ఖాన్‌కు మంచి చికిత్స అందించాలని ఇటీవల సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ వంటి క్రికెటర్లు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

భారీగా భారతీయులను వెనక్కి పంపిన కెనడా



ఒట్టావా, -18 ఫిబ్రవరి (మహాప్రభ)

: తమ దేశంలోని అక్రమ భారత వలసదారులను కెనడా ప్రభుత్వం నిశ్శబ్దంగా తొలగించింది. 2025లోని మొదటి 10 నెలల్లో మొత్తం 18,500 మంది విదేశీయులను వెనక్కి పంపగా, అందులో 2,500 మందికి పైగా భారతీయులు ఉన్నారు. కెనడియన్ బోర్డర్ సర్వీసెస్ ఏజెన్సీస్ (సీబీఎస్ఏ) విడుదల చేసిన డాటా ప్రకారం 2025, అక్టోబర్ వరకు 18,785 మంది అక్రమ వలసదారులను ప్రభుత్వం తొలగించగా, ఇంకా 29,542 మందిని వదిలించుకునే పనిలో ఉంది. ఇలా తొలగిస్తున్న వారిలో అధికులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.కెనడా నుంచి బహిష్కరణకు గురైన వారిలో మెక్సికన్లు మొదటి స్థానంలో, భారతీయులు రెండో స్థానంలో ఉన్నారు. ఇప్పటివరకు 3,972 మంది మెక్సికన్లను, 2,831 మంది భారతీయులను కెనడా ప్రభుత్వం వెనక్కి పంపింది. ప్రస్తుతం కొనసాగుతున్న తొలగింపు ప్రక్రియలో ఇంకా 6,515 మంది భారతీయులు ఉన్నారని డాటా వెల్లడించింది.

భారత్-అమెరికా మధ్య సబ్‌సీ కేబుల్



న్యూఢిల్లీ -18 ఫిబ్రవరి (మహాప్రభ)

భారత్, అమెరికా మధ్య ఏఐ కనెక్టివిటీని పెంచడానికి, 2 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడానికి, 1.10 కోట్ల మంది విద్యార్థులకు మద్దతు ఇవ్వడం సహా వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కొత్తగా సముద్ర గర్భంలో కేబుల్ మార్గాలను నిర్మించనున్నట్లు గూగుల్ సీఈవో పిచాయ్ బుధవారం ప్రకటించారు.వైజాగ్‌లో ప్రకటించిన 1500 కోట్ల డాలర్ల ఏఐ హబ్‌లో గిగావాట్-స్కిల్ కంప్యూ ట్ సౌకర్యం, అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వే ఉంటాయని అన్నారు.

మళ్లీ విస్తరిస్తున్న అల్‌ఖైదా!



జెనీవా -18 ఫిబ్రవరి (మహాప్రభ)

అనేక దేశాలు నియంత్రించాలని చూసినా, ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా మళ్లీ తన సామర్థ్యాన్ని పెంచుకొంటున్నట్టు ఐరాస పర్యవేక్షణ బృందం నివేదిక వెల్లడించింది. అమెరికాలో 9/11 దాడుల సమయంలో ఆ సంస్థ 5 వేల మంది సభ్యులను కలిగి ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 25 వేలకు చేరుకుందని తెలిపింది.బ్రిటిష్ ఎం16 తదితర నిఘా సంస్థల సమాచారం మేరకు ఈ సంఖ్యను వెల్లడించింది. తమ వార్షిక ఉగ్రవాద ముప్పు నివేదికలో ఈ విషయాలను తెలియజేసింది. ఐసిస్ లాంటి సంస్థలు పుట్టుకొచ్చినా అల్‌ఖైదా తన కార్యకలాపాల నుంచి వెనక్కి తగ్గలేదని నివేదిక వివరించింది. ఇప్పటికీ ఆ సంస్థ కుట్రలు, దాడులకు ప్రణాళికలను రచిస్తున్నదని తెలిపింది.

బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా యూనస్?



ఢాకా -18 ఫిబ్రవరి (మహాప్రభ)

బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రహ్మాన్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, ఇప్పటివరకు తాత్కాలిక సారథిగా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ యూనస్ భవితవ్యంపై సందిగ్ధత నెలకొన్నది. ఈ క్రమంలోనే ఆయన దేశ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టవచ్చని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న మహ్మద్ షాబుద్దిన్ త్వరలోనే పదవి నుంచి దిగిపోవచ్చని సమాచారం. వాస్తవానికి ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ, పదవి నుంచి వైదొలగేందుకు షాబుద్దిన్ అంగీకరించినట్టు తెలుస్తున్నది.

జయహో' రోడ్డుతో కునుకు కరువు!



ముంబై, -18 ఫిబ్రవరి (మహాప్రభ)

దేశంలోనే తొలిసారిగా ముంబై కోస్టల్ రోడ్డులో కొంత భాగంపై ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన మ్యూజిక్ రోడ్ వాహనదారులకు ఆహ్లాదాన్ని పంచుతుందో లేదో తెలియదు కానీ ఆ ప్రాంతం వారికి నిద్ర లేకుండా చేస్తున్నది.వాహనాలు ఈ రోడ్‌పైకి రాగానే ఏఆర్ రెహ్మాన్ స్వరపరిచిన 'జయహో' పాట వినిపిస్తుంది. అయితే రోడ్డుకు ఇరువైపులా ఉన్న బ్రీచ్‌కాండీ స్థానిక నివాసులకు ఇది పెద్ద తలనొప్పిగా మారింది. ఈ సంగీతం తమకు పెద్ద తలనొప్పిగా మారి నిద్ర కూడా రావడం లేదని వారు వాపోయారు. ఈ సంగీతం వలన ఈ ప్రాంతంలో శాంతికి భంగం కలిగిస్తున్నదంటూ 650 మంది మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌కు ఫిర్యాదు చేశారు.

కక్షిదారుని వద్దకే వెళ్లి కోర్టు తీర్పు.. బీహార్‌లో అరుదైన ఘటన

పాట్నా: న్యూఢిల్లీ -18 ఫిబ్రవరి (మహాప్రభ)

కక్షిదారుడు కోర్టుకు రాలేని స్థితిలో ఉండగా, న్యాయస్థానమే అతని వద్దకు వెళ్లి తీర్పు చెప్పిన అరుదైన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పాట్నాలోని జిల్లా కోర్టుల ప్రాంగణంలో సోమవారం ఈ దృశ్యం కన్పించింది. ఒక బ్యాంక్‌ను మోసం చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వద్దకే సీబీఐ కోర్టు ప్రత్యేక జడ్జి అవినాశ్ కుమార్ వెళ్లి తీర్పు చెప్పారు.ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జై నారాయణ్ సింగ్ వయసు 95 ఏండ్లు. అతను కనీసం కాళ్లు కూడా కదిలించలేని స్థితిలో ఒక వాహనంలో రాగా, న్యాయమూర్తి అతని వద్దకు వెళ్లి తీర్పును చదివారు. ఈ కేసులో జై నారాయణ్ సింగ్‌ను.. న్యాయమూర్తి దోషిగా ప్రకటించారు. అతని వృద్ధాప్యం వల్ల రూ.2 వేలు జరిమానా విధించారు.



మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే

మొదటి తరువాయి



పరారయ్యారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. మహిళ చెస్ట్‌పై తాకినంత మాత్రాన, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన దాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమంటూ కేసును కొట్టివేసింది. ఈ తీర్పుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. దాంతో కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని విచారం వ్యక్తంచేసింది. దీనిపై కేంద్ర సర్కారు, ఉత్తరప్రదేశ్ సర్కారు స్పందనలు తెలుసుకుని తాజా తీర్పు వెలువరించింది.

దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ
మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఈసీ రంగం సిద్ధం



న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు పక్రియ ఉంటుంది.

దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్



చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటి తరువాయి





కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిరశక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలను కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి నాలుగు దశాబ్దాల్లో విద్యావ్యవస్థ, నీటిపారుదల రంగాలు ప్రాధాన్యతాంశాలుగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్సీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు.

భారత్‌లో వేగంగా సేవారంగం విస్తరణ

1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం, సాఫ్ట్‌వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలను సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్‌వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని చెప్పారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు.

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా విభజించినట్టు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్)గా ప్రకటించగా, ఓఆర్ఆర్ 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. తయారీ రంగంలో చైనాకు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

మొదటి తరువాయి

మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోపైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లీయర్ అయ్యింది.

రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్

మొదటి తరువాయి

అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

మొదటి తరువాయి

తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రాన్స్‌తో ఇండియా కీలక ఒప్పందాలు..

- ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందం
- 30,000 మంచికి విద్యావకాశాలు.. ఉచిత వీసా
- రూ.3.25 లక్షలతో ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు
- ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు



న్యూఢిల్లీ,
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మేక్రాన్, ప్రధాని మోదీ మధ్య చర్చల అనంతరం అనేక అంశాల్లో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం ఫ్రాన్స్‌లో చదివేందుకు భారతీయ విద్యార్థులకు అవకాశాలు మెరుగవ్వనున్నాయి. 2030 నాటికి అక్కడ భారతీయ విద్యార్థుల సంఖ్య 30,000కు పెంచాలని నిర్ణయించారు. ఇప్పుడు అక్కడ చదువుతున్న విద్యార్థుల సంఖ్య 10,000గా ఉంది. అంటే రాబోయే నాలుగేళ్లలో మరో 20,000 పెంచాలని భావిస్తున్నారు. దీని ద్వారా మన విద్యార్థులకు సులభంగా ఫ్రెంచ్ యూనివర్సిటీల్లో ఉన్నత చదువులకు అవకాశాలు వస్తాయి. మన విద్యార్థుల కోసం ముంబైలో అకడమిక్ హబ్ కూడా ఏర్పాటు చేస్తుంది ఫ్రాన్స్. అలాగే ఇరు దేశాల డిగ్రీలను రెండు దేశాలు అంగీకరించే అంశంలో కూడా చర్చలు నడుస్తున్నాయి. అలాగే భారతీయులకు ఫ్రాన్స్ ఉచిత వీసా అందిస్తుంది. అలాగే ఫ్రాన్స్ ద్వారా ఇతర దేశాలకు వెళ్లే భారతీయులు కూడా ఫ్రాన్స్‌కు వీసా లేకుండానే ప్రయాణించవచ్చు. అయితే, దీన్ని మొదటి ఆరు నెలలు పైలట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తారు. ఆ తర్వాత సమీక్షించి పూర్తిస్థాయిలో అమలు చేయడంపై నిర్ణయం తీసుకుంటారు. ఇరు దేశాల మధ్య 21 అంశాల్లో కీలక ఒప్పందాలు జరిగాయి.

సంపాదకీయం

న్యాయం.. తీర్పు...



సినీ నటి ప్రత్యూష మృతి కేసులో ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు...24 ఏండ్ల నాటి ఉదంతాన్ని మరోసారి గుర్తుచేసింది. ఈ తీర్పు బాధితురాలి కుటుంబానికి నిజంగా న్యాయం చేసిందా? లేదా? అనేది శేషప్రశ్న. ఇన్నేండ్లపాటు నిరీక్షించిన తమకు అన్యాయమే జరిగిందన్న ఆమె తల్లి రోదన అరణ్య రోదనగానే మిగిలిపోవటం విషాదకరం. మరోవైపు మనదేశంలో న్యాయస్థానాల నుంచి తీర్పులు వెలువడాలంటే దశాబ్దాలపాటు ఎదురు చూడాల్సిందేననే విషయాన్ని ఈ తీర్పు మరోసారి రుజువు చేసింది. కర్రున్నోడిదే బర్రె అన్నట్టు ఈ కేసులో రాజకీయ నేతల జోక్యం, పలువురి పెద్దల ప్రమేయంతో ఏనాడో అది నీరుగారి పోయిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు హైకోర్టు ఇచ్చిన రెండేండ్ల జైలుశిక్ష తీర్పును సమర్థిస్తూ 'నాలుగు వారాల్లో లొంగిపోండి...'అంటూ నిందితుడిని సుప్రీం ఆదేశించటం ఒకింత ఉపశమనమనే వాదనా లేకపోలేదు. ప్రత్యూషకేసు న్యాయవ్యవస్థపై విశ్వసనీయత, దాని సమర్థత, దక్షతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సామాన్యుడు పోలీస్ స్టేషన్లు, కోర్టు మెట్లెక్కాలంటే ఆస్తులు అమ్ముకోవాలనే ప్రచారం దేశంలో ఏనాటి నుంచో ఉంది.'న్యాయస్థానాల్లో న్యాయం గెలుస్తుందనే మాట నిజమేగాని.. గెలిచేదంతా న్యాయం కాదు...' అనే వాస్తవాన్ని కూడా మనం గుర్తెరగాలంటారు ప్రముఖ న్యాయ కోవిదులు. గతంలో దేశంలో జరిగిన వివిధ సామూహిక అత్యాచారాలు, మూక దాడులు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలపై అఘాయిత్యాలు, వాటికి పాల్పడిన వారిపట్ల న్యాయస్థానాలు అనుసరించిన, అనుసరిస్తున్న ధోరణులు దీనికి ప్రబల తార్కాణాలు. పారిశ్రామికాభివృద్ధికి కార్మిక సంఘాలే అవరోధమంటూ ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు ఈ కోవలోకే వస్తాయి. మరోవైపు గ్యాంగ్‌రేప్‌లకు పాల్పడిన వారు బెయిల్‌పై విడుదలైతే వారిని ఊరేగిస్తూ స్వాగతాలు పలకటం, వివిధ కేసుల్లో శిక్షలు పడి, బయటకు వచ్చిన వారికి సత్కారాలు చేయటం దేశంలో షరా మామూలై పోయింది. ఇదే సమయంలో ప్రజా సమస్యల పోరాడే వారిని నిర్బంధించటం, పౌరహక్కుల కోసం నినదించే వారిని 'ఉపా' లాంటి చట్టాల పేరిట ఏండ్ల తరబడి జైళ్లలో వేయటం రివాజుగా మారింది. ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై న్యాయస్థానాల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్స్) దాఖలైనప్పుడు... నెలల తరబడి వాయిదాలు వేయటం, పలు వ్యాఖ్యలు చేయటం, చివరకు 'ఎలాగోలా' ప్రభుత్వానికో, అధికారులకో వత్తాసు పలకటం న్యాయ వ్యవస్థ మీద ఉన్న నమ్మకాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. బీఆర్ఎస్ హయంలో జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె, తదనంతర పరిణామాలే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. ఈ క్రమంలో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా సామాన్యులు సమిధలవుతున్న ప్రస్తుత తరుణంలో... వారికి అండగా నిలబడి, బతుకు మీద భరోసానివ్వాల్సిన న్యాయస్థానాలు తమ వంతు పాత్రను సమర్థవంతంగా పోషించాలి. పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య వేలల్లోకి చేరుతుండగా.. వాటిని పరిష్కరించాల్సిన న్యాయమూర్తుల సంఖ్య పదుల సంఖ్యలో ఉందంటూ గతంలో ఒక ప్రముఖ జడ్జి ఆవేదన వ్యక్తం చేయటం కోర్టుల దుస్థితిని తెలియజేస్తోంది. అయితే లోక్ అదాలత్‌ల రూపంలో ఏండ్లపాటు అపరిష్కృతంగా ఉన్న వందల కేసులను పైసా ఖర్చు లేకుండా అందిస్తున్న తీరు అభినందనీయం, హర్షణీయం. అయితే ఈ కృషి సరిపోదు. పేదలు, మహిళలు, కార్మికులు, ఎలాంటి అండా లేని వారికి సత్వరమే న్యాయం దక్కుతుందన్న విశ్వాసాన్ని మనకోర్టులు కల్పించగలగాలి. ఈ దేశంలో ప్రతీ పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలకు న్యాయస్థానాలు వెన్నుదన్నుగా నిలవాలి. స్వేచ్ఛగా జీవించే హక్కు, పని హక్కు, తమకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కును రాజ్యాంగం కల్పించింది. వీటిని న్యాయ వ్యవస్థ కంటికి రెప్పలా కాపాడాలి. అంతేతప్ప బొబ్బిలిపులి సినిమాలో 'కోర్టు కోర్టుకి, తీర్పు తీర్పుకి ఇంత మార్పు ఉంటే.. ఇది న్యాయమెలా అవుతుంది యువరానర్..?' అంటూ ఎన్టీఆర్ ఆవేదన వ్యక్తం చేసినట్టుగా పరిస్థితి ఉండకూడదు. దాన్ని సరిదిద్దాల్సిన అవసరం, చక్కబెట్టాల్సిన అనివార్యత ప్రజలు, పౌర సమాజం మీద ఉంది. ఇందుకోసం న్యాయ వ్యవస్థలో రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతీ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ బాధ్యత మేధావులు, న్యాయవాదులు, నిపుణులదే.

కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎంపీ ఈటల సహకారం

- బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.

గడ్డి అన్నారం -18 ఫిబ్రవరి (మహాప్రభ)
గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్‌గా తన పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఈరోజు ఉదయం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ ఈటల రాజేందర్ విజయానంతరం గడ్డిఅన్నారం డివిజన్‌లో కోట్ల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లు, స్ట్రామ్ వాటర్ నాలా పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశాల్లో కేవలం భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లకే కాకుండా కౌన్సిల్‌లోని వివిధ రాజకీయ పార్టీలకు సమానంగా నిధులు కేటాయించాలని బలంగా వాదించిన నాయకుడు



ఈటల రాజేందర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేకంగా చర్చించి అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.అదేవిధంగా కమలానగర్ కాలనీలో రోడ్ నెంబర్ 5 వద్ద గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీఆర్ఎంపీ రోడ్ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే న్యూ గడ్డిఅన్నారం కాలనీ కమ్యూనిటీ అభివృద్ధికి ఎంపీ నిధుల ద్వారా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
ఇకపై కూడా గడ్డిఅన్నారం డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి పనిచేస్తానని, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి ప్రాధాన్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం కొనసాగిస్తానని పేర్కొన్నారు.
గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్ట్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

మెదక్‌లో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు

మెదక్ జిల్లా-18ఫిబ్రవరి (మహాప్రభ).
స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ విభాగం మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల మెదక్ సంయుక్తంగా ఇంటర్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు వృత్తిపరమైన మార్గదర్శకత్వం కోసం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి పద్మావతి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వదేశీ జాగరణ మంచ్ సంపర్క్ ప్రముఖ్ మధుసూదన్ యాదవ్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులు ఇంటర్ తర్వాత ఏ విధమైన కోర్సులలో కేంద్ర విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో ప్రవేశ పరీక్షలను ఏ విధంగా ఎంచుకోవాలో వివరించారు. కామర్స్ విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సి ఎ, (చార్టెడ్ అకౌంటెంట్) బి బి ఏ, బి బి ఎం, 5 ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ కోర్సులు,(ఈ కామర్స్, ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, చరిత్ర, సైకాలజీ, వంటి కోర్సులను) మరియు న్యాయపరమైన వృత్తిలో బ్యాచిలర్ అఫ్ లా, అదేవిధంగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కోసం ప్రముఖ ఐఐటీలలో, ఎన్ఐటి లలో ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభించిందన్నారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ , బ్యాంకింగ్, ఫైనాన్స్



విభాగంలో ఏ విధమైన కోర్సులు ఉన్నాయో వివరించారు. డిగ్రీ చేసే విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దోస్త్ ద్వారా ప్రభుత్వ మరియు గురుకుల పాఠశాలల్లో ఏ విధంగా చేరాలో వివరించారు. సీనియర్ అధ్యాపకులు బండి వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, ఆటలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు, దేశ భవిష్యత్తు కోసం అగ్ని వీర్, డిఫెన్స్, ఆర్మీలో చేరి దేశ రక్షణ కోసం, దేశ భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. స్వదేశీ జాగరణ మంచ్ విచార ప్రముఖ్ కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ అధ్యాపకుల సహకారంతో నూతన ఆవిష్కరణలను జరిపి పేటెంట్లను ఏ విధంగా పొందవచ్చు , విద్యార్థి దశలోనే గ్రూప్ 1, మరియు గ్రూప్ 2, ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకొని ఆర్ట్స్ విద్యార్థులు తమ కెరీర్ ను ఉన్నత స్థానంగా మార్చుకోవచన్నారు. అనంతరం స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ కన్వీనర్ డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ద్వారా సంపూర్ణమైన జీవన విధానం ఏర్పర్చుకోవాలని, వీటి సంస్కారం మరియు సంస్కృతి పట్ల అవగాహన కలిగి ఉండి దేశ చరిత్రను తెలుసుకోవాలన్నారు. గత చరిత్రలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసేవని నలంద,తక్షశిలా వంటి విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి మార్గదర్శకత్వం చేశాయని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రపంచంలోనే భారతదేశాన్ని వికసిత భారత వైపు నడపాల్సిన బాధ్యత ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి పద్మావతి మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు తమ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్వదేశీ జాగరణ మంచి మెదక్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. బాలికలు తమ లక్ష్యం దృఢంగా ఉంటే తమ కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. డిగ్రీలు భాష తెలుగు మరియు ఇంగ్లీష్, హిందీ ఫారెన్ లాంగ్వేజ్ లు నేర్చుకోవడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ కో కన్వీనర్ విజయ్ కుమార్ రామకృష్ణ తదితరులు,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత.

అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా-18ఫిబ్రవరి(మహాప్రభ).
కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 'బాల్య వివాహము భారత్ 1- 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం'లో భాగంగా బుధవారం జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనంలోని మైక్ సదుపాయంతో గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, బాలబాలికలకు



విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాల వివరాలు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడంలో అందరూ బాధ్యత వహించాలని చెప్పారు.జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామసభలు, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శాఖ అధికారినీ హేమ భార్గవి, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, మహిళా శక్తి కేంద్ర కోఆర్డినేటర్ సంతోషి, విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజు, శరత్ మరియు సిబ్బంది సంజీవ్, నవనీత పాల్గొన్నారు అదేవిధంగా జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- తనిఖీలతో కుత్బుల్లాపూర్ జోన్‌లో అప్రమత్తం.





మేడ్చల్ - మల్కాజ్ గిరి.
ఫిబ్రవరి 18,(మహాప్రభ)
జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సర్కిల్ ఉప కమిషనర్ వెంకటేష్ నాయక్ సహా సర్కిల్ పరిధిలోని అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని ఏసీబీ అధికారులు ఏకకాలంలో విచారిస్తున్నారు. ఇటీవల మంజూరూ చేసిన భవన నిర్మాణ అనుమతులు, వివిధ విభాగాలకు సంబంధించిన రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లను కూడా విచారణ చేస్తూ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి సమాచారం వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. మంగళవారం చింతల్ సర్కిల్‌లో తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు, బుధవారం దుండిగల్ సర్కిల్‌లో సోదాలు కొనసాగించడంతో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని ఇతర సర్కిల్‌లలో అప్రమత్త వాతావరణం నెలకొంది. తదుపరి తనిఖీలు ఎక్కడ జరుగుతాయన్న చర్చ అధికారుల్లో కొనసాగుతోంది.

జర్నలిస్టు మహేష్ ను పరామర్శించిన జర్నలిస్టులు



దుబ్బాక - ఫిబ్రవరి 18 (మహాప్రభ)
జర్నలిస్ట్ మహేష్ను దుబ్బాక జర్నలిస్టులో కాలువ లింగం, రవీందర్, బండ నర్సింలు, కర్ణాకర్, రాజు, బండారు రాజు లు పరామర్శించారు. బుధవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన మహేష్ తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన వారి కుటుంబాన్ని పరామర్శించారు. మహేష్ తండ్రి గంగయ్య బాధాకరమన్నారు. ఆయన వెంట భాస్కర్ రెడ్డి, అహోబిలం వెంకటేశం, ఇతర నర్సింలు, రాజు, శ్రీనివాస్, మహిపాల్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలే లక్ష్యం

- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా-18ఫిబ్రవరి (మహాప్రభ)
బుధవారం కౌడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ఆహార పదార్థాలను పరిశీలించారు తరగతి గదులలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలని రుచి సూచితో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లక్ష్యంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే పట్టు
-సత్యవేడు సీహెచ్ సీకి డయాలసిస్ కేంద్రం, మత్తు డాక్టర్ ను నియమించాలి



ఫిబ్రవరి 18
(సత్యవేడు నియోజకవర్గం) మహాప్రభ
తన సత్యవేడు నియోజకవర్గంలో చిరకాలంగా నోచుకొని దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏపీ అసెంబ్లీ లో బుధవారం పట్టుబట్టారు. అసెంబ్లీ సమావేశంలో బుధవారం తనకు అవకాశం కల్పించిన స్పీకర్ కు ఎమ్మెల్యే ఆదిమూలం ధన్యాదములు తెలుపుతూ.. ఎమ్మెల్యే ప్రసంగం ఆయన మాటల్లోనే.. ఊత్తుకోట తమిళనాడు అధ్యక్షా.. సత్యవేడు నియోజకవర్గంలో 79 సంవత్సరాలుగా ఇప్పటికీ ఆ రెండున్నర కిలోమీటర్లు రోడ్డు వేసుకోలేక పోతున్నాము అధ్యక్షా.. 2001 ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ (దాసుకుప్పం బైపాస్) రోడ్డును మంజూరు చేశారు. మన బండ్లు (సత్యవేడు) పోవాలన్నా.. నేను పోవాలన్నా కూడా తమిళనాడు పైనే పోవాలి. ఆవైపే అపోలో కంపెనీ, శ్రీసిటీ లోని సుమారు 300 ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలకు పోవాలన్నా ఈ దారిలోనే పోవాలి. కనీసం 1.5 కిలో మీటర్ల తమిళనాడులో పోవడం వల్ల చెక్ పోస్టులు పెట్టీ మన బండ్లు, ఆటోలన్నీ ఆపేస్తున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై ప్రజలందరూ మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం రూ.26 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని గౌరవ ఆర్ అండ్ బి మంత్రి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, తమరికి(స్పీకర్) కూడా చెప్పాను. రూ.26 కోట్ల లో రూ.6 కోట్లు ల్యాండ్ అక్విజిషన్ కు రూ.20 కోట్లు రోడ్డు నిర్మాణానికి. ఈ రోడ్డు నిర్మాణానికి 4 రోజులు పాటు దగ్గరుండి సర్వే చేయించాను. ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు చిన్న పొరబాటు చేసి 150 అడుగులు విస్తీర్ణం కు సర్వే చేశారు. రోడ్డు నిర్మాణానికి 100 సరిపోతుందని అలైన్మెంట్ మార్చి మళ్లీ ప్రభుత్వానికి పంపించాం. ఇక్కడే మంత్రి కూడా ఉన్నారు.. గతంలో ముఖ్యమంత్రి కూడా ఈ ప్రతిపాదనను ఇచ్చాను. ఈ కాపీలన్నీ తమరికి(స్పీకర్) కూడా అందిస్తున్నాను. మనం చాలా రోడ్లు వేశాం.. గుంతలు పూడ్చాం.. ఇప్పుడు కూడా బడ్జెట్ లో రూ.9856 కోట్లు రోడ్లు నిర్మాణానికి కేటాయించాం. ఈ రోడ్డు(దాసుకుప్పం బైపాస్) చాలా ఇంపార్టెంట్.. తమిళనాడు బార్డర్ కు వెళ్లకుండా మన భూమిలో వెళ్లడానికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలి అధ్యక్ష.. వెంటనే స్పందించిన స్పీకర్ రఘురామకృష్ణరాజు ఈ రోడ్డు సమస్యను 'మంత్రి కూడా నోట్ చేసుకున్నారు' అని చెప్పడం గమనార్హం. అలాగే సత్యవేడు లో సీ హెచ్ సీ హాస్పిటల్ ఉంది. అక్కడ ఉన్న శ్రీసిటీ లో చాలా కంపెనీలు.. అందులో చాలామంది ఉద్యోగులు.. కార్మికులు పనిచేస్తున్నారు. ఎన్ని ప్రైవేటు హాస్పిటల్ లు ఉన్నా డయాలసిస్ సెంటర్ లేక పోవడం వల్ల 100 కిలో మీటర్లు దూరం ఉన్న మద్రాసు, తిరుపతి పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది. కాబట్టి సత్యవేడులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఇక సత్యవేడు లో సీ హెచ్ సీ ఉన్నా మత్తు (అనస్థీషియా) డాక్టర్ లేదు. హఠాత్తుగా ఆక్సిడెంట్ జరిగితే పేషంట్ కు మత్తు ఇంజక్షన్ ఇచ్చే డాక్టర్ లేకపోతే ఎంత పెద్ద డాక్టర్ అయినా వైద్యం చేయలేడు. కాబట్టి మత్తు (అనస్థీషియా) డాక్టర్ ను, డయాలసిస్ సెంటర్ ను సత్యవేడు సీ హెచ్ సీ కి మంజూరు చేయాలని తెలియజేశారు

అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 18 (మహాప్రభ)
మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం వివిధ అంశాలపై వినతిపత్రాలను సమర్పించారు.
చర్చించిన ముఖ్యాంశాలు:
-మౌలాలి మరియు గౌతమ్ నగర్ డివిజన్‌లోని ఏకలవ్య నగర్ ప్రాంతాల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి తగిన ప్రభుత్వ భూములను కేటాయించాలని విజ్ఞప్తి.
- వినాయక్ నగర్ డివిజన్, సఫిల్‌గూడలో ఇప్పటికే కేటాయించిన ప్రభుత్వ భూమికి బదులుగా, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని అభ్యర్థన.
-యాప్రాల్‌లో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలాన్ని రక్షిస్తూ, దానిని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి.
-బ్రాహ్మణ సంఘం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని వినతి.
-నేరడమేట్, ఆర్.కే.పురం మరియు అంతయ్య కాలనీలలో ఉన్న కమ్యూనిటీ స్థలాలను పరిరక్షించాలని అభ్యర్థన.
-అల్వాల్ పరిధిలోని భూదాన్ భూముల్లో స్టేడియం మరియు క్రీడా మైదానాల నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తి.
-ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న ఆర్మీ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని అభ్యర్థన.
-ఏఓసీ అదనపు రోడ్ నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాలని వినతి.
-ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన కోసం తగిన స్థలం కేటాయించాలని అభ్యర్థన.
- వక్ఫ్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చిన సెక్షన్ 22ూ నుండి తొలగించాలని విజ్ఞప్తి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య, క్రీడా మరియు మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా పరిపాలన సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ గారు వినతులను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సంబంధిత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యల పరిష్కారమే నా లక్ష్యం....!

18వ వార్డ్ కౌన్సిలర్ సరస్వతి నరేందర్



దుబ్బాక -ఫిబ్రవరి 18 (మహా ప్రభ)
వార్డులో ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజా సమస్యలే నా సమస్యగా అనుకొని పనిచేస్తానని దుబ్బాక మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సరస్వతీ నరేందర్లు అన్నారు. బుధవారం మాట్లాడుతూ వార్డులోని కొన్ని నెలలుగా డ్రైనేజ్ సమస్యను దగ్గరుండి పరిష్కరించారు.
వార్డులోని ఓటర్లు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఏ సమస్య అయినా చెప్పగానే పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు. 18 వ వార్డు నాడు అభివృద్ధిలో కొంటుపడిందని... నేడు వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ రాత్రి అయిన ఫోన్ చేయగానే స్పందిస్తానని ఆమె తెలిపారు. వార్డు ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. సమస్యలు ఉంటే చెప్పిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఆమె అన్నారు.

ఆర్టీసీ రక్షణకై సర్కార్ పై సమరం

ఈనెల 24న చలో సెక్రటేరియట్



దుబ్బాక - ఫిబ్రవరి 18 (మహాప్రభ)
ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను డిమాండ్ చేస్తూ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఈ నెల 24న చలో సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని దుబ్బాక ఆర్టీసీ జేఏసీ నాయకులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 30% ఫిట్మెంట్ అమలు చేస్తామని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిందని వారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి కింద ప్రతి నెల 350 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షలు విధిస్తుందని వాటిని విరమించుకోవాలన్నారు. ఈనెల 24న జరిగే చలో సెక్రటేరియట్ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

శాఖిల" పంచాయతీ" తిమ్మాపూర్ లో వినూత్న ప్రయోగం

దుబ్బాక - ఫిబ్రవరి 18 (మహాప్రభ)

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పాలనకు కొత్త అర్థం సృష్టిస్తూ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ వినూత్న విధానాన్ని అమలు చేస్తున్నారు. గ్రామ పాలకవర్గం అంటే సర్పంచ్ ఒక్కోడే కాదని, వాడు సభ్యులందరూ సమాన బాధ్యతతో పనిచేయాలన్న దృక్పథంతో వారికి శాఖల వారీగా బాధ్యతలు కేటాయించి గ్రామసభలో ' మంత్రులుగా ' ప్రమాణ స్వీకారం చేయించారు. ఇప్పటివరకు గ్రామంలో ఐక్యత లేకపోవడం, పరస్పర ఆరోపణాల వల్ల అభివృద్ధి కుంటుపడిన సందర్భాలను గమనించిన సర్పంచ్, వార్డు



సభ్యులు తమ తమ వార్డులకే పరిమితం కాకుండా గ్రామమంతాటికీ సేవలందించేలా ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి సభ్యుడికి ఒక ప్రభుత్వ శాఖ తరహాలో బాధ్యతలు అప్పగించి రోజువారి పర్యావేక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా " గ్రామ మంత్రివర్గం' ఏర్పాటయింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గంలో ఉత్సాహం పెరిగిందని బాధ్యత భావం మరింత బలపడిందని గ్రామస్తులు చెబుతూన్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారం, ప్రజా ప్రతినిధుల తోడ్పాటుతో తిమ్మాపూర్ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని గ్రామం గుమ్మల వరకు తీసుకెళ్లే, ఈ మంత్రివర్గ విధానం తిమ్మాపూర్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తుందన్న ఆశాభావం వ్యక్తం అవుతుంది.

అచ్చంపేట-కొల్లాపూర్కు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ డిమాండ్



అచ్చంపేట, ఫిబ్రవరి 18 (మహాప్రభ)

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు డీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. అచ్చంపేట నుండి లింగాల--దారారం క్యాంప్--రాయవరం--వడ్డీ రాయవరం--యాపట్ల మీదుగా కొల్లాపూర్ వరకు బస్సు నడపాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ చెప్పినప్పుడు బస్సు ఆ గ్రామాల మీదుగా వెళ్లిందని, అయితే గత పది రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించాలంటే అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దారారం, రాయవరం గ్రామ సర్పంచులు, ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని డీఎంకు అందజేశారు. బస్సు నడపకపోతే గ్రామ ప్రజలచే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిట్టల స్వామి, మల్లయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా



దుబ్బాక - ఫిబ్రవరి 18 (మహాప్రభ)

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం గంభీర్పూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, తరగతులు బోధించే ప్రత్యేక దినం ఇది విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు బాధ్యత, క్రమశిక్షణ, మరియు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవాన్ని పెంచడానికి, అలాగే స్వీయ నియంత్రణను నేర్పడానికి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షరీఫ్ తెలియజేశారు. కావున ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శశివర్ధన్, మరియు కలెక్టర్ గా భవిష్య రెడ్డి, మరియు శివాని రెడ్డి, జాయింట్ కలెక్టర్ గా ప్రణీత్ జిల్లా విద్యాశాఖ అధికారిగా విశ్వతేజ, మండల విద్యాశాఖ అధికారులుగా శేషశేక్ మరియు జాన్ మణిదీప్ గా బాధ్యతలు నిర్వర్తించారు. మరియు విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యత నిర్వహించారు. కిట్టు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజేందర్, అఖిల, శ్రీలత, శ్యామల, రేఖ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రతిభా పోటీల వలన విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి



హుస్నాబాద్, - ఫిబ్రవరి 18 (మహాప్రభ)

అక్కన్నపేట మండలంలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ ప్రతిభా పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయని, శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడంలో సహకరిస్తాయని తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హుస్నాబాద్ ఎంఈఓ బండారు మనీలా, ప్రధానోపాధ్యాయుడు వాసుదేవారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని, డిజిటల్ విద్యలో భాగంగా ఖాన్ అకాడమీ వీడియోలను వీక్షిస్తూ శాస్త్రీయ పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు.తరువాత ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అక్కన్నపేట మండలం నుండి బి. హర్షవర్ధన్, ఈ. భువన కృతి, బి. మనోజ్ఞ, హుస్నాబాద్ మండలం నుండి కే. ఆశ్రిత్ సాయి, యం. రుచిక, ఏ. సాహితి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్య ఉన్నత శిఖరాలకు దారి

ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి, ఫిబ్రవరి 18 (మహాప్రభ)

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు విద్యార్థులకు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సూచించారు.విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ కీలక దశ అని, ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని అన్నారు. యువత దురాలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థి అని, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. హై స్కూల్కు పక్కా భవనం నిర్మాణం జరుగుతోందని, త్వరలో పనులు పూర్తవుతాయని చెప్పారు. మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల స్థలం, రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ కాలేజీల్లో ఉన్నత చదువులు పూర్తి చేసిన ఫ్యాకల్టీ ఉందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్రావు, ప్రిన్సిపాల్, డిఐఈఓ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్న టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

హుస్నాబాద్,- ఫిబ్రవరి 18 (మహాప్రభ)

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకూడదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం హుస్నాబాద్ పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపురావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారాయని, ముఖ్యంగా గ్రామీణ



విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఆర్ఎన్ఐ ఉన్న పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని, పాత జీవో ప్రకారం కార్డులు అందించాలని, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తరువాత ఫెడరేషన్లో నూతనంగా చేరిన సభ్యులకు రాష్ట్ర కో కన్వీనర్ బాపురావు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి, మహమ్మద్ ఖుద్రత్ అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వరియోగుల మురళీధర్ స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం



పెద్దపల్లి, ఫిబ్రవరి 18 (మహాప్రభ)

జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జున స్వామి వారి ఆలయంలో బుధవారం కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొని స్వామి కల్యాణాన్ని దర్శించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గన్నేరువరం, - ఫిబ్రవరి 18 (మహాప్రభ)

గన్నేరువరం మండలం గుండ్లపల్లి టోల్గేట్ వద్ద ఓ వ్యక్తి డివైడర్ను ఢీకొని పడిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. టోల్గేట్ సిబ్బంది వెంటనే అంబులెన్స్లో కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి



తరలించారు.అటుగా వెళ్తున్న మైలారం గ్రామానికి చెందిన వ్యక్తులు గాయపడిన వ్యక్తిని గుర్తించి, అతను గన్నేరువరం మండలం మైలారం గ్రామానికి చెందినవాడని నిర్ధారించారు. వెంటనే అతని తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు.

బిజినెస్

నిస్సాన్ నయా మాడల్.. రూ.5.65-8.49 లక్షల ధరల శ్రేణిలో లభ్యం



దేశీయ మార్కెట్‌లో మరింత పట్టు సాధించడానికి నిస్సాన్ ఇండియా మరో మాడల్‌ను తీసుకొచ్చింది. గ్రావిటీ పేరుతో విడుదల చేసిన ఈ కారు ప్రారంభ ధర రూ.5.65 లక్షలు కాగా గరిష్ఠ ధర రూ.8.49 లక్షలు. ఏడుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్, బ్రేక్ అసిస్ట్, 20 సెంటీమీటర్ల ఇన్ఫోటైన్‌మెంట్, వైర్‌లెస్ చార్జర్, ఆటో లెడ్ హెడ్‌ల్యాంప్ సౌకర్యాలున్నాయి. లీటర్ పెట్రోల్‌కు 19.6 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది.

జావా 42 ఐవరీ ఎడిషన్ విడుదల



ముంబయి :
ప్రముఖ ప్రీమియం మోటార్‌సైకిల్ సంస్థ జావా యెజ్డీ తన పాపులర్ నియో క్లాసిక్ మోడల్ జావా 42ను కొత్త ఐవరీ రంగులోనూ ఆవిష్కరించినట్లు తెలిపింది. అంతర్జాతీయంగా ప్రశాంతమైన, సున్నితమైన రంగులకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని 2026 సంవత్సరపు ప్రత్యేక రంగుగా దీనిని పరిచయం చేశామని ఆ సంస్థ పేర్కొంది. దీనిని 294 సిసి లిక్విడ్-కూల్డ్ ఇంజన్, 6-స్పీడ్ గేర్ బాక్స్, ఎఅండ్ఎస్ క్లచ్ వంటి ఫీచర్లుతో అందిస్తుంది. 4 ఏళ్లు లేదా 50,000 కి.మీ వారంటీతో పాటు దేశవ్యాప్తంగా 450కి పైగా టచ్ పాయింట్ల మద్దతును అందిస్తున్నట్లు జావా యెజ్డీ సహ వ్యవస్థాకులు అనుపమ్ తరేజ తెలిపారు.

రూ. 64 వేలకే అద్దిరిపోయే బైక్.. కిలోమీటర్‌కు ఎంత మైలేజ్ ఇస్తుందో తెలిస్తే షాకే



ప్రస్తుతం భారతీయ మార్కెట్లో రకరకాల బైక్‌లు అందుబాటులోకి వస్తున్నప్పటికీ, తక్కువ ధరలో అత్యుత్తమ మైలేజీ అందించే బైక్‌ల కోసం వినియోగదారులు ఎక్కువగా చూస్తున్నారు. అధిక ఇంధన సామర్థ్యం, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడిన బైక్‌లకు ఉన్న డిమాండ్‌ను గుర్తించిన హోండా, ఒక అద్భుతమైన మోడల్‌ను పరిచయం చేసింది. అదే హోండా షైన్ 100, ఇది బెస్ట్ మైలేజీ బైక్‌గా నిలుస్తుంది. హోండా షైన్ 100 నేడు కమ్యూటర్ బైక్ విభాగంలో అత్యంత ప్రజాదరణ పొందిన మోడళ్లలో ఒకటి. ఇది తక్కువ ధరలోనే అద్భుతమైన మైలేజీని అందించే బైక్‌లలో ముందు వరుసలో ఉంటుంది. ముఖ్యంగా రోజువారీ ప్రయాణికులు, మధ్యతరగతి కుటుంబాలకు ఇది నమ్మకమైన, అనుకూలమైన ఎంపిక. మార్కెట్లో దీని ప్రధాన పోటీదారు హీరో స్ప్లెండర్ ప్లస్ ధర విషయానికొస్తే, హోండా షైన్ 100 ఢిల్లీలో రూ. 64,900 ఎక్స్-షోరూమ్ ధరకు లభిస్తుంది. అయితే, దీని ఆన్-రోడ్ ధర దాదాపు రూ. 77,425 వరకు ఉంటుంది. ఈ ధర కేటగిరీలో ఈ బైక్ అందించే ఫీచర్లు, పనితీరు అద్భుతం. హోండా షైన్ 100 98.98 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ PGM-FI (ప్రోగ్రామ్డ్ ఫ్యూయల్ ఇంజెక్షన్), మ్రా (ఎన్‌హాన్స్‌డ్ స్మార్ట్ పవర్) టెక్నాలజీతో వస్తుంది. ఇది 7.38 పీఎస్ పవర్‌ను, 8.05 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ పవర్, టార్క్ కాంబినేషన్ రోజువారీ నగర డ్రైవింగ్‌కు సరిపోతుంది. తద్వారా పట్టణ వాతావరణంలో సులువుగా ప్రయాణించవచ్చు. ఇది ఫోర్-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది, ఇది ట్రాఫిక్‌లో కూడా సౌకర్యవంతమైన రైడింగ్‌ను అందిస్తుంది. కేవలం 99 కిలోల బరువుతో ఉండే ఈ బైక్ ఇరుకైన వీధుల్లో, రద్దీగా ఉండే రోడ్లలో కూడా సులభంగా నడపడానికి అనుకూలంగా ఉంటుంది. దీని గరిష్ట వేగం గంటకు 85 కిలోమీటర్లు, ఇది కమ్యూటర్ బైక్‌కు సరిపోతుంది. హోండా షైన్ 100 యొక్క అతిపెద్ద హైలైట్ దాని ఇంధన సామర్థ్యం. కంపెనీ గణాంకాల ప్రకారం, ఈ బైక్ లీటరుకు 65 కిలోమీటర్ల వరకు ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుంది. ఇది రోజువారీ ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది. దీని ఫ్యూయల్ ట్యాంక్ సామర్థ్యం 9 లీటర్లు. ఇంధన సామర్థ్యంతో పాటు, హోండా షైన్ 100 అతి తక్కువ నిర్వహణ ఖర్చును కలిగి ఉంది. హోండా యొక్క దృఢమైన, నమ్మకమైన నిర్మాణ నాణ్యత బైక్‌కు దీర్ఘకాలిక మన్నికను అందిస్తుంది. కంపెనీ మూడు సంవత్సరాలు లేదా 42,000 కిలోమీటర్ల వారెంటీని అందిస్తుంది, ఇది వినియోగదారులకు మరింత భరోసా ఇస్తుంది. షైన్ 100 సర్వీసింగ్ ఖర్చు కేవలం 800 నుండి 1200 రూపాయల వరకు మాత్రమే ఉంటుంది, ఇది మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరం. సమర్థవంతమైన మైలేజీ, తక్కువ నిర్వహణ ఖర్చులు, నమ్మకమైన పనితీరుతో హోండా షైన్ 100 కమ్యూటర్ విభాగంలో ఒక అగ్రగామి ఎంపికగా నిలుస్తుంది.

నేటి నుంచి ఎంఎస్ఎంఈ టెక్ కనెక్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 18
: ఈ నెల 19 నుంచి 21 వరకు మూడు రోజుల పాటు ఎంఎస్ఎంఈ టెక్ కనెక్ట్-2026ను నిర్వహించనున్నట్టు ఐఐటీ హైదరాబాద్ ప్రకటించింది. ఈ సదస్సులో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా(ఎంఎస్ఎంఈ) పరిశ్రమలు, స్టార్టప్‌లు, పరిశోధకులు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు కూడా హాజరుకాబోతున్నారు. ఎంఎస్ఎంఈ-ఎస్‌సీఐపీ



కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఈ సదస్సులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వేగవంతం చేయడం, పరిశ్రమ-విద్యా భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయడం, పరిశోధన సంస్థల నుండి ఉద్భవిస్తున్న అత్యాధునిక ఆవిషరణలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆసక్తిగలవారు https://tto.iith.ac.in/ events/msme-tech-connect వెబ్‌సైట్ ద్వారా సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు.

స్పోర్ట్స్

దూబే మెరుపులు.. అజేయంగా సూపర్ 8కు టీమిండియా..!



హ్యాట్రిక్ విజయాలతో సూపర్ 8కు దూసుకెళ్లిన భారత్ చివరి లీగ్ మ్యాచ్‌లోనూ జయభేరి మోగించింది. టాపార్డర్ రాణించకున్నా శివం దూబే(66) అర్ధ శతకంతో కదం తొక్కి భారీ స్కోర్ అందించగా.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి(3-14) బంతితో నెదర్లాండ్స్ బ్యాటర్లను హడలెత్తించాడు. లీడే(33), అకెర్‌మన్(23)లు పోరాడినా.. 176కే కట్టడి చేసింది. 17 పరుగుల తేడాతో విజయం సాధించి.. అజేయంగా నాకౌట్ దశకు చేరుకుంది. మూడోసారి పొట్టి ప్రపంచకప్‌పై గురి పెట్టిన భారత్.. లీగ్ దశను అజేయంగా ముగిచింది. గత మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను చిత్తు చేసి నాకౌట్ దశకు చేరుకున్న టీమిండియా.. చివరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించింది. శివం దూబే(66) మెరుపులతో 193 రన్స్ కొట్టిన భారత జట్టు.. అనంతరం వరుణ్ చక్రవర్తి(3-14), దూబే(2-35)లు రాణించగా కట్టడి చేసింది. భారత్ నిర్దేశించిన లక్ష్య ఛేదనలో నెదర్లాండ్స్ ఓపెనర్లు దూకుడుగా ఆడే ప్రయత్నం చేశారు. అయితే.. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లు పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో వారి వ్యూహం ఫలించలేదు. వరుణ్ చక్రవర్తి తొలి బ్రేకిస్తూ మ్యాక్స్ డీ డౌడ్(20)ను ఔట్ చేశాడు. అనంతరం.. పాండ్యా ఓవర్లో మైఖేల్ లెవిట్(24)ను పెవిలియన్ చేర్చగా.. బాస్ డీ లీడే(33), కొలిన్ అకెర్‌మన్(23)లు ధాటిగా ఆడారు. కానీ. దూబే ఓవర్లో లీడే ఔట్ కాగా.. అకెర్‌మన్‌ను చక్రవర్తి డౌగట్ పంపాడు. దాంతో.. 94కే నాలుగు వికెట్లు కోల్పోయిన డచ్ జట్టు.. ఇన్నింగ్స్ 120లోపే ముగిస్తుందనిపించింది. కానీ.. ఆఖర్లో జాజ్ లయన్ (26), నోహ్ క్రొయెస్(25 నాటౌట్) బౌండరీలతో చెలరేగి ఓటమి అంతరాన్ని తగ్గించారు.

దూబే, పాండ్యా ధనాధన్
అహ్మదాబాద్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ(0) డకౌటైనా.. శివం దూబే(66) శివాలూగిపోయాడు. టాపార్డర్ విఫలమైనా నేనున్నానుగా అంటూ అర్ధ శతకంతో విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు భారీ స్కోర్ అందించాడు. తిలక్ వర్మ,(31), సూర్యకుమార్ యాదవ్(34) మెరుపులను కొనసాగించిన దూబే.. నెదర్లాండ్స్ బౌలర్లను బెంబేలెత్తించాడు. హార్దిక్ పాండ్యా(30)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన దూబే.. ఈ టోర్నీలో రెండో హాఫ్ సెంచరీ సాధించాడు. డెత్ ఓవర్లలో దూబే, పాండ్యా మరింత చెలరేగడంతో ప్రత్యర్థికి టీమిండియా 194 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

ఫర్హాన్ సూపర్ సెంచరీ

సూపర్-8కు పాకిస్థాన్



కొలంబో
సూపర్-8కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన పరిస్థితుల్లో పాక్ సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. బుధవారం నమీబియాతో జరిగిన పోరులో పాక్ 102 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్ ఓపెనర్ ఫర్హాన్(58 బంతుల్లో 100 నాటౌట్, 11ఫోర్లు, 4సిక్స్‌లు) సూపర్ సెంచరీతో చెలరేగిన వేళ 20 ఓవర్లలో 199/3 స్కోరు చేసింది. మరో ఓపెనర్ ఆయూబ్(14) నిరాశపరిచినా ఫర్హాన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో పాక్‌కు భారీ స్కోరు అందించడంలో కీలకమయ్యాడు. పసలేని నమీబియా బౌలింగ్‌ను సులువుగా ఎదుర్కొంటూ సాధికారిక ఇన్నింగ్స్ నిర్మించాడు. 57 బంతుల్లో సెంచరీ ఖాతాలో వేసుకున్న ఫర్హాన్. నాలుగో వికెట్‌కు షాదాబ్‌ఖాన్(36నాటౌట్)తో కలిసి 81 పరుగుల అజేయ భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఛేదనలో నమీబియా.. ఉస్మాన్ తారీఖ్(4/16), షాదాబ్‌ఖాన్(3/19) ధాటికి 17.3 ఓవర్లలో 97 పరుగులకు కుప్పకూలింది.

శ్రీలంకకు ఊహించని షాక్..

- వరల్డ్‌కప్ నుంచి యార్కర్ కింగ్ ఔట్..!



పొట్టి ప్రపంచకప్‌లో నాకౌట్ దశకు సమయం దగ్గర పడింది. లీగ్ దశలో మాదిరిగానే సూపర్ 8లోనూ అదరగొట్టాలని పట్టుదలతో ఉన్నాయి. అంతలోనే శ్రీలంకకు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే ప్రధాన పేసర్ ఇషాన్ మలింగ, స్పిన్నర్ వనిందు హసరంగ సేవల్ని కోల్పోయిన లంక.. నాకౌట్ దశకు ముందే యువ పేసర్ మథీశ పథిరన (వీఫ్ష్ట్రవవంష్ట్రుు ్రాఫ్ష్ట్రఅఝీఱు) సేవల్ని కోల్పోనుంది. కాలి పిక్క కండరాలతో బాధ పడుతున్న పథిరన టోర్నీ నుంచి వైదొలిగాడని బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ తెలిపాడు. గ్రూప్ బీలోని శ్రీలంక లీగ్ దశ మూడో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడింది. ఈ మ్యాచ్‌లోనే పథిరన ఎడమ కాలి నొప్పితో బాధపడ్డాడు. నాలుగు బంతులు వేసిన తర్వాత అతడు కాలు పట్టుకొని విలవిలలాడాడు. ఫిజియో వచ్చి పరీక్షించినా ఉపశనమం లేకపోవడంతో మైదానం వీడాడు. ఆ తర్వాత అతడు బౌలింగ్‌కు రాలేదు. దాంతో.. గాయం తీవ్రత పెద్దదే అనుకున్నారంతా. అనుకున్నట్టే.. పథిరన వరల్డ్‌కప్‌లో కీలక మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదు. గురువారం జింబాబ్వేతో మ్యాచ్ ఉన్నందున బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ మాట్లాడుతూ పథిరన ఆరోగ్యంపై అప్‌డేట్ ఇచ్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో గాయపడిన పథిరన ఇంకా కోలుకోలేదు. టోర్నమెంట్‌లో తదుపరి మ్యాచ్‌లు ఆడేందుకు అతడు ఫిట్‌గా లేడు. వరల్డ్‌కప్ నుంచి పథిరన వైదొలిగాడని అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే శ్రీలంక క్రికెట్ ఈ విషయాన్ని వెల్లడిస్తుంది. ప్రస్తుతానికైతే అతడి స్థానంలో ఎవరిని తీసుకోవాలి? అనేది ఇంకా నిర్ణయించలేదు' అని విక్రమ్ రాథోడ్ పేర్కొన్నాడు. యార్కర్లతో వికెట్లు పడగొట్టే పథిరన నాకౌట్ మ్యాచ్‌లకు దూరమవ్వడం ఆతిథ్య జట్టుకు పెద్ద లోటే. సూపర్ 8లో న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్‌తో లంక తలపడనుంది.



ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్

2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.



బర్త్‌డే స్పెషల్..

మరో ఇంటెన్స్ రోల్‌లో అనుపమ పరమేశ్వరన్

టాలీవుడ్ క్యూట్ సెన్సేషన్, పాన్ ఇండియా నటి అనుపమ పరమేశ్వరన్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ఆమె ప్రధాన పాత్రలో ఒక భారీ సైకలాజికల్ థ్రిల్లర్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఎస్ కే గీ ఎంటర్టైన్మెంట్ మరియు బెంచ్‌మార్క్ స్టోరీటెల్లర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆర్జే షాన్ దర్శకత్వం వహించబోతున్నాడు. గతంలో అనుపమ మరియు షాన్ కాంబినేషన్‌లో వచ్చిన ఒక షార్ట్ ఫిల్మ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై సెన్సేషన్ క్రియేట్ చేయడంతో, ఇప్పుడు అదే జోడీ వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతుంది. శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ఒక ప్రముఖ స్టూడియో భాగస్వామ్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందనుంది.ముఖ్యంగా ఈ చిత్ర నిర్మాత ప్రేరణ అరోరా గతంలో బాలీవుడ్‌లో 'రుస్తుం', 'ప్యాడ్‌మ్యాన్', 'టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ' వంటి జాతీయ స్థాయి విజయవంతమైన చిత్రాలను నిర్మించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవలే 'జటాధర' మూవీని పట్టాలెక్కించిన ఈ సంస్థ, ఇప్పుడు అనుపమతో ఈ ఇంటెన్స్ థ్రిల్లర్‌ను అనౌన్స్ చేయడం విశేషం. మే నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా టైటిల్‌ను త్వరలోనే వెల్లడిస్తామని చిత్ర బృందం తెలిపింది. 'ప్రేమమ్', 'కార్తికేయ 2', 'రాక్షసుడు' వంటి హిట్స్‌తో సౌత్ ఇండియాలో బిజీ హీరోయిన్‌గా మారిన అనుపమ, ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌తో తన నటనలో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతోంది. ఇక ఆమె పుట్టినరోజు కానుకగా వచ్చిన ఈ ప్రకటనతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.



అల్లు, అట్లీ మూవీ రికార్డు

అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

అవకాశాల్ని సృష్టించుకున్నా!

కెరీర్ తొలినాళ్లలో అవకాశాల కోసం ఎంతో శ్రమించానని, దర్శకుల దగ్గరకు వెళ్లి తనకు సూటయ్యే పాత్ర ఉంటే ఇవ్వమని అడిగిన సందర్భాలెన్నో ఉన్నాయని గుర్తు చేసుకుంది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ దక్షిణాదితో పాటు హిందీలో కూడా సత్తా చాటుతున్నది. 2019లో 'సూపర్30'తో హిందీలో కథానాయికగా అరంగేట్రం చేసిన ఈ సాగసరి ప్రస్తుతం బాలీవుడ్‌లో మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాటి రోజుల్ని గుర్తు చేసుకుంది మృణాల్ ఠాకూర్. 'అవకాశాలు నా దగ్గరకు ఎప్పుడూ రాలేదు. వాటిని నేను సృష్టించుకున్నాను. దర్శకుల దగ్గరకు నేరుగా వెళ్లి మంచి పాత్ర కోసం అభ్యర్థించిన రోజులున్నాయి.నటనంటే అమితమైన ప్రేమ కాబట్టి ఎలాంటి సంకోచం లేకుండా అవకాశాల కోసం అడిగేదాన్ని' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. శ్రీదేవి నటించిన 'మామ్' సినిమా తనను ఎంతగానో ఆకట్టుకుందని, దర్శకుడు రవి ఉద్యవార్‌ని కలిసి అలాంటి సీరియస్ కథ ఉంటే తనను పరిగణనలోకి తీసుకోమని కోరానని మృణాల్ తెలిపింది. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో హిందీలో 'దో దివానే సెహర్ మే' అనే చిత్రంలో నటించడం సంతోషంగా ఉందని చెప్పింది. అడివి శేష్‌తో మృణాల్ నటించిన 'డెకాయిట్' సినిమా పానిండియా స్థాయిలో త్వరలోనే విడుదల కానుంది.



Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com